# ఛలో రాజ్ భవన్

## కాంగ్రెస్ నేతల నిరసన ర్యాలీ

### భారీ ర్యాలీ గా చిట్కుల్ నుండి వెళ్లిన నీలం మధు..



**హైదరాబాద్/ సంగారెడ్డి , డిసెంబర్ 18 (డైలీ రిపోర్ట్):**

బుధవారం నాడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇంచార్జ్ దీప దాస్ మున్షి, టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు,ఎంపీలు,ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ కార్యకర్తలు ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్ ఇందిరా గాంధీ విగ్రహం నుండి రాజ్ భవన్ వరకు భారీ జన సమీకరణతో ఛలో రాజ్ భవన్ కార్యక్రమానికి వంద వాహనాలతో భారీ ర్యాలీగా చిట్కుల్ నుండి వెళ్లి హాజరైన మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్..

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతలు దేశ వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతున్న విషయం తెలిసిందే. అయితే ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో తలపెట్టిన ఛలో రాజ్ భవన్ ర్యాలీలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ చార్జీ దీపాదాస్ మున్షీ, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, యువ కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.




అమెరికా లో గౌతమ్ ఆధాని పై వచ్చిన ఆర్థిక అవకతవకలు దేశ వ్యాపార, ఆర్థిక రంగాలలో పరువును దెబ్బతీసాయి. ఆధాని పై ఆర్థిక అవకతవకలు, నేరారోపణలు, అవినీతి, మోసం, మని లాండరింగ్, మార్కెట్ మనిపులేషన్ లాంటి అంశాలలో ఆయనపై ఆరోపణలు దేశ ప్రతిష్టను దెబ్బతీసాయని అలాగే మణిపూర్ లో వరసగా జరిగిన అల్లర్లు, విద్వంసాలపై మోడీ ఇప్పటి వరకు అక్కడకు వెళ్లలేదంటూ కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ర్యాలీలో నీలం మధు ముదిరాజ్ పాల్గొని బిజెపి ప్రభుత్వ వైఖరిని ప్రజలు గమనించాలని కోరారు.

- అదానీ ఆర్థిక అవకతవకలపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఛలో రాజ్ భవన్..
- టీపీసీసీ, సీఎం రేవంత్, ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్ ఇందిరా గాంధీ విగ్రహం నుండి రాజ్ భవన్ వరకు భారీ జన సమీకరణతో ఛలో రాజ్ భవన్ కార్యక్రమం..
- వెంటనే అదానీ అవినీతిపై పార్లమెంటరీ జేపీసీ కమిటీ వేయాలి అని పెద్దఎత్తున్న కదిలిన కాంగ్రెస్ శ్రేణులు..
- హాజరైన నీలం మధు ముదిరాజ్..
- వందల వాహనాలతో భారీ ర్యాలీ గా చిట్కుల్ నుండి వెళ్లిన నీలం మధు..

www.dailyreporttelugu.com 8501919707 www.dailyreporttelugu.com www.dailyreporttelugu.com